క్లుప్తంగా

స్క్రీనింగ్ క్యాంప్

ఖమ్మంగాంధీచౌక్: ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన గురువారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో సీనియర్ సిటిజన్స్‌తో పాటు మొత్తం 237 మందికి షుగర్, బీపీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, డాక్టర్ డీపీసీ రావు, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది బీజేపీనే..



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ అన్నారు. గురువారం రాత్రి ఖమ్మంలోని 26వ డివిజన్‌లో పిల్లలమర్రి వెంకటనారాయణ అధ్యక్షతన పార్టీ సభ్యత్వాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, గోలిఫణి, ఊరుకొండ ఖాదర్, రాము, విష్ణు, మారుతిశేష, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరాడంబరంగా జరుపుకోవాలి

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం నిరాడంబరంగా జరపాలని డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, మందడపు మనోహర్ సూచించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ.. పేదలను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్పొరేటర్ లకావత్ సైదులు, వాలబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు అందజేత

ఖమ్మంమయూరిసెంటర్: వాస్విక్ ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం నగరంలోని దానవాయిగూడెంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు అందించారు. అనంతరం పెద్దతండా సమీపంలోని మెఫీ మానసిక దివ్యాంగుల కేంద్రంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు తెగుళ్ల వెంకటరమణ, చందు, సామిరెడ్డి లింగారెడ్డి, దామర్ల రవి, నాగటి భిక్షం, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఒయాసిస్ రిసార్ట్‌లో నేడు(శుక్రవారం) ఖమ్మంలో జరిగే మాలల ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గుంతేటి వీరభద్రం కోరారు. గురువారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గౌరవ సలహాదారుడు లింగాల రవికుమార్, బాబురావు, ముదుసు జాకోబ్‌ప్రతాప్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్పోర్ట్స్‌మీట్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్‌మీట్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎంఓ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమేనని చెప్పారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ కడారి రవీందర్, ప్రిన్సిపాల్ నిధి రాజ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్‌టీపీ పనితీరుపై ఆరా

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని దానవాయిగూడెం వద్ద ఉన్న ఎఫ్ఎస్‌టీపీని కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికుల వివరాలతో పాటు రోజుకు ఎన్ని వాహనాలు ప్లాంట్‌కు వస్తున్నాయని, ఎన్ని ఇళ్ల నుంచి వ్యర్థాలను సేకరిస్తున్నారనే సమాచారం తెలుసుకున్నారు. ఎఫ్ఎస్‌టీపీలో తయారైన కంపోస్ట్ ఎరువు వినియోగంపై ఆరా తీశారు.

మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంవన్‌టౌన్: మాదిగలకు జిల్లాలో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. 1978 తర్వాత చట్టసభల్లో కాని నామినేటెడ్ పదవుల్లోనూ ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి ఎటువంటి ప్రాతినిధ్యం లేదన్నారు. మాదిగలకు తగిన ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఆయన స్పందించినట్లు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ!

ఘనంగా బాలల దినోత్సవం

భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించాక, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. బాలబాలికలు వివిధ అంశాలను ప్రతిబింబిస్తూ వేషధారణలు, ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా.. ఆయా పాఠశాలల యాజమాన్యాలు బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం: వివిధ వేషధారణలో చిన్నారులు



కూసుమంచి: కస్తూర్బాలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



సీతాకోక చిలుకల వేషధారణలో చిన్నారులు



ఖమ్మం సహకారనగర్: ఎన్నెస్పీ కాలనీలోని ప్రభుత్వ హైస్కూల్‌లో బహుమతులు అందజేస్తున్న దృశ్యం



తిరుమలాయపాలెం పాఠశాలలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించిన లయన్స్‌క్లబ్ సభ్యులు



ఖమ్మం: హార్వెస్ట్‌లో చిన్నారులు



ఖమ్మంఅర్బన్: బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాలలో సందడి చేస్తున్న విద్యార్థులు



ఖమ్మం సహకారనగర్: సర్వజ్ఞ పాఠశాలలో పాల్గొన్న డైరెక్టర్లు నాగేంద్రకుమార్, నీలిమ



ఖమ్మం సహకారనగర్: విద్యార్థులతో రెజొనెన్స్ డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి



ఖమ్మంక్రైం: శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



కామేపల్లి: గీతాంజలి పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న విద్యార్థిని



ఖమ్మం: గీతాంజలిలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్లు అప్పారావు, అరుణ్

సీసీఐ కేంద్రాలను సందర్శించిన ఏడీఏలు



ఖమ్మంరూరల్: రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఏడీఏ వెంకటేశ్వరరావు

ఖమ్మంరూరల్/తిరుమలాయపాలెం: మండలాల్లోని సీసీఐ కొనుగోలు కేంద్రాలను వ్యవసాయాధికారులు గురువారం సందర్శించి కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని తేమ శాతం, రైతుల వివరాల రిజిస్టర్లను పరిశీలించి రైతులు, సీసీఐ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈనేపథ్యాన ఖమ్మంరూరల్ మండలంలోని తల్లంపాడు, గుర్రాలపాడు జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలను ఖమ్మం డివిజన్ ఏడీఏ కె.వెంకటేశ్వరరావు సందర్శించగా ఏఓ ఉమానగేష్, ఏఈఓలు ఎం.ఆదర్శ్, వి.హిమబిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలోని గోల్‌తండా పరిధిలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయసంచాలకులు బి.సరిత పరిశీలించారు. అలాగే మహ్మదాపురం గ్రామంలో వివిధ పంటలను పరిశీలించడంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆమె వెంట ఏఈఓ నవనీత, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పరిశీలన

● కూసుమంచి: మండలంలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతుండగా.. గురువారం పాలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి నూరుద్దీన్ సర్వే తీరును పరిశీలించారు. రాజుపేట, మల్లేపల్లి గ్రామాలను సందర్శించి సర్వే ఫారాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఏకేపీ ఏపీఎం సత్యవర్ధన్‌రాజు, గ్రామ కార్యదర్శులు సతీష్, ముత్తారావు, ఉపేందర్, అనిల్‌కుమార్ ఉన్నారు.

● రఘునాథపాలెం: మండలంలోని జింకలతండాలో చేపట్టిన సర్వేపై గురువారం డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి ఆరా తీశారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే సాగించాలన్నారు. అలాగే వేపకుంట్లలో పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ కుటుంబసభ్యులను పంచాయతీ కార్యాలయం వద్దకే పిలిపించి సర్వే చేయడం కనిపించింది.

లగచర్ల ఫార్మాపై రాజకీయం తగదు

ఖమ్మం మామిళ్లగూడెం: లగచర్ల ఫార్మాపై రాజకీయం తగదని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోత్ భద్రూనాయక్ అన్నారు. గురువారం ఖమ్మం బీకేబజార్‌లోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులపై దాడిని ఖండించారు. ఈ సమావేశంలో జంగిపల్లి రవి, వీరనారి మహిళామణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి విజయ, సహాయ కార్యదర్శి భవాని, అధికార ప్రతినిధి త్రివేణి, అఖిల్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూములు లాక్కోవడం విరమించుకోవాలి

కామేపల్లి: లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం లంబాడీల భూములను లాక్కునే ప్రయత్నాన్ని విరమించుకోవాలని బంజారా యువజన సంఘం రాష్ట్ర నాయకుడు భూక్యా హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొత్తలింగాలలో ఆయన మాట్లాడారు. రైతులపై కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీతోనే సాధ్యం

నేలకొండపల్లి: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ)తోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేందర్ సాహు అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు సత్యదూరమైన హామీలు ఇచ్చి బహుజనులను నిండా ముంచిందని, ఇప్పుడు సర్వే పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా తోళ్ల వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఉపేందర్, ఎన్నెబోయిన రమేష్, బచ్చలకూరి శ్రీకాంత్, పాలేపొంగు మల్సూర్, తోళ్ల వీరస్వామి, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

హయ్యర్ పెన్షన్ ఎంచుకునే ప్రక్రియ కొనసాగించాలి

ఖమ్మంమయూరిసెంటర్: హయ్యర్ పెన్షన్ ఆప్షన్ కోసం డీడీ ద్వారా డబ్బులు చెల్లించి.. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను పాత పద్ధతిలోనే క్లియర్ చేయాలని టీజీఎస్‌ఎంయూ రీజియన్ ప్రెసిడెంట్ ఆర్‌టీ రావు, సెక్రటరీ ఎల్‌ఆర్‌కే రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రావిడెంట్‌ఫండ్ అధికారులు 2014 సెప్టెంబర్ తర్వాత పదవీ విరమణ పొందినవారి దగ్గర నుంచి డబ్బులు కట్టించుకున్నా పెన్షన్ రాలేదని పేర్కొన్నారు. పీఎఫ్ కేంద్ర కార్యాలయం నుంచి ప్రాంతీయ కార్యాలయాలకు పెన్షన్ లెక్క చేయు విధానంలో పొరపాట్లు జరగడంతో ఈ ప్రక్రియను ఆపమని మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసిందన్నారు. దరఖాస్తులను పాత పద్ధతిలోనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.

వ్యర్థాల తొలగింపు



వ్యర్థాలు తొలగించాక డ్రెయినేజీ

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మం రావర్తినగర్: బుర్హాన్‌పురం నుంచి బస్టాండ్ వెళ్లే దారిలో డ్రెయినేజీలో పేరుకుపోయిన వ్యర్థాలపై సాక్షి దినపత్రికలో 'పాత డ్రెయినేజీలతో పాట్లు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు గురువారం డ్రెయినేజీలోని వ్యర్థాలను సిబ్బందితో తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎప్పుడో నిర్మించిన పాత డ్రెయినేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మున్సిపాల్ శాఖ పట్టించుకోవడం లేదని కథనం రావడంతో అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించారు.

కలెక్టర్‌కు వినతి

ఖమ్మంరూరల్: గ్రామ పంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు ఇప్పించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కనకరాజు, యూనియన్ నాయకులు గురువారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా వేతనాలు విడుదల చేయిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పి.లాలయ్య, నాయకులు ఎస్‌కె.హుస్సేన్, నాగేశ్వరరావు, గౌతమ్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీఓల రద్దుకు ఉద్యమించాలి

ఖమ్మంలీగల్: న్యాయవాదులు, న్యాయవాద సంఘాలు 12, 16 జీఓల రద్దు కోసం ఉద్యమించాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు, దిరిశాల కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యాన ప్రిన్సిపల్ సెక్రటరీ రవిగుప్తా, లా సెక్రటరీ తిరుపతిలకు మెయిల్, వాట్సాప్‌ల ద్వారా వినతిపత్రాలను పంపారు. ఈ జీఓల ద్వారా ప్రభుత్వం నాన్ కేడర్ పోస్టులను కేడర్ పోస్టులుగా మార్చాలని ప్రయత్నిస్తోందని, దీనిపై బీఆర్ఎస్ లీగల్ సెల్ ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు, దిలీప్‌చౌదరి, మేకల సుగుణారావు, పసుపులేటి శ్రీనివాస్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'అమృత మిత్ర' పథకం ప్రారంభం

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 18వ డివిజన్‌లో అమృత మిత్ర పథకాన్ని మేయర్ పునుకొల్లు నీరజ పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నల్లా కనెక్షన్ల మంజూరు, తాగునీటి బిల్లుల వసూళ్లలో మహిళలు కీలకంగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్పొరేటర్ మందడపు లక్ష్మీమనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మహిళా ఉద్యోగుల కోసం కేఎంసీ కార్యాలయం మూడో ఫ్లోర్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేక హాల్‌ను మేయర్ ప్రారంభించారు. అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, ఉద్యాన అధికారి బెల్లం రాధిక, ఏసీపీ వసుంధర, డీఈఈ మాధవి, ఆర్ఐ జ్యోతి, హాసిని, ఉద్యోగులు పాల్గొన్నారు.



48వ డివిజన్‌లో మొక్కలు నాటిన మేయర్, కార్పొరేటర్ తదితరులు

అనంతరం 48వ డివిజన్‌లో జరిగిన వనమహోత్సవంలో భాగంగా మేయర్ మొక్కలు నాటారు. కార్పొరేటర్ తోట గోవిందమ్మ, తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉషూ పోటీల్లో ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఉషూ పోటీల్లో నగరంలోని షైన్ ఇండియా పాఠశాల విద్యార్థి ఈవూరి చక్రధర్ ఆర్యన్ ప్రతిభ కనబరిచారు. విద్యార్థిని గురువారం మేయర్ నీరజ, పాఠశాల చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, ఉషారాణి అభినందించారు. ఈకార్యక్రమంలో కవిత తదితరులు పాల్గొన్నారు.



చక్రధర్‌ను అభినందిస్తున్న మేయర్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఖమ్మంమయూరిసెంటర్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఖమ్మంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయాన విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని హామీలు ఇచ్చి విస్మరిస్తుందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, జనరల్ యూనివర్సిటీ హామీపై మంత్రుల ప్రస్తావనే లేదన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. లేకుండా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు గోపి, యశ్వంతి, విష్ణు, నరేందర్, మమత, సంధ్య, లక్ష్మి, భూమిక తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

తిరుమలాయపాలెం: విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, పిండిప్రోలు కళాశాలలో ఒకేషనల్ కోర్స్ విద్యార్థులకు తరగతి గదులు ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో పబ్బం గడుపుతుందన్నారు. హామీల అమలుపై విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించడం మానేసి పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సాగర్, రవి, రాకేష్, మహేష్, శివాజీ, ఖాజా, సాయిచరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి పీడీఎస్‌యూ కమిటీ ఎన్నిక

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల ఏర్పడిన జార్జిరెడ్డి పీడీఎస్‌యూ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన జిల్లా స్థాయి నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగేశ్వరరావు, ఎస్.సుమంత్ మాట్లాడారు. జిల్లా నుంచిముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా ప్రభుత్వ యూనివర్సిటీపై అడుగు కూడా ముందుకు వేయకపోవడం బాధాకరమన్నారు. ఇకనైనా జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు, ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మందా సురేష్, బి.ప్రభుదేవా, ఉపాధ్యక్షులుగా ఎం.సురేష్, సహాయ కార్యదర్శిగా సీహెచ్.అజయ్‌తో పాటు 9మంది సభ్యులను ఎన్నుకున్నారు. నాయకులు రాచకొండ ఉదయ్, యశ్వంత్, రాకేష్, గోపి, వంశీ, సతీష్, వినయ్, భవాని, నందిని, సెల్వ, సతీష్ పాల్గొన్నారు.

నివాళి

● నేలకొండపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని నగేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నగేష్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

● ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు చింతల సుజాత దశదిన కర్మ గురువారం జరుగగా మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

● ఖమ్మంవన్‌టౌన్: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు రాఘవరావు తండ్రి కొమరగిరి వెంకటరంగారావు గురువారం మృతి చెందగా తుంబూరు దయాకర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు. కాగా, ఎంపీ రఘురాంరెడ్డి, రాఘవరావు కుటుంబసభ్యులతో ఫోన్‌లో సంతాపాన్ని ప్రకటించారు.

ఎస్‌బీఐటీతో హనీవెల్ అవగాహన ఒప్పందం

ఖమ్మం సహకారనగర్: హైదరాబాద్‌లో ఐసీటీ అకాడమీ వారి ఆధ్వర్యాన గురువారం నిర్వహించిన బ్రిడ్జ్ సదస్సులో హనీవెల్ అనే సంస్థతో తమ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ ఒప్పందంతో విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కోర్సులపై అవగాహన కల్పిస్తామన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, ఐసీటీ అకాడమీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ కుమార్‌జయంత్, సీఈఓ వి.శ్రీకాంత్, స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్‌షిప్ మేనేజర్ షేక్ గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ చిత్రకళ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

ఖమ్మంరూరల్: హైదరాబాద్‌కు చెందిన కాసుల చిత్రకళా అకాడమీ ఆధ్వర్యాన ఆగస్టు 30న నిర్వహించిన అంతర్జాతీయ ఆన్‌లైన్ చిత్రకళ పోటీల్లో మండలంలోని తెల్దారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.నేహ, కె.గౌతమి, ఎస్‌కె.రెహనాబేగం, షేక్ హసీనా ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించారు. వీరు రామాయణం అనే అంశంలో చిత్రకళను ప్రదర్శించినట్లు హెచ్‌ఎం పి.శాంతిసుధ తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ అభినందించింది.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల (అటానమస్)లో గ్రంథాలయ విభాగం శాఖ ఆధ్వర్యాన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల బుక్ రీడర్స్ క్లబ్ ఆధ్వర్యాన మొదటి రోజు బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించగా కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యుడు రవి మారుత్ హాజరై కళాశాల హిందీ శాఖ అధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ సమీరా గౌస్ రచించిన 'కీర్తన', 'ప్రేమ్ విహారిజిక రైలు యాత్ర'అనే రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి డాక్టర్ ఆర్ సీతారాం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి, బానోత్ రెడ్డి, గ్రంథాలయ విభాగాధిపతి డాక్టర్ పి.విజయ్‌కుమార్, కళాశాల గ్రంథాలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్.మాధవరావు, డాక్టర్ సీహెచ్.సుధాకర్, బి.రవి తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

సహకార వారోత్సవాలు..

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యాన గురువారం సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సంఘం పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతి కోసం సంఘాలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ సీఈఓ జగదీష్, డైరెక్టర్లు విజయభాస్కర్, వెంకట్రామయ్య, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, బాలాజీ, రైతు ప్రతినిధులు సామేల్, అనంతరామయ్య, లక్ష్మయ్య, నారాయణ, మస్తాన్ పాల్గొన్నారు.